ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కాకినాడ
జిల్లా వార్తలు
బుధవారం 28 మే 2025 | 3


ప్రమాదం జరిగిన రావిలంకలో అధికారులు


మృతిచెందిన యువకులు


మృతదేహాలను వెలికితీస్తున్న సిబ్బంది


మృతిచెందిన యువకులు

కన్నీటి గోదారై!


ఇక నాకు దిక్కెవరు : నితీష్‌కుమార్ తండ్రి రాజు రోదన

లే నాన్నా.. వెళ్లిపోదాం : నిర్జీవంగా పడి ఉన్న కొడుకును లేపుతున్న తల్లి

ఆరు కుటుంబాల్లో అంతులేని విషాదం

అమ్మా వెళ్లొస్తానన్నావు.. లే నాన్నా ఇంటికెళ్లిపోదాం.. నిర్జీవంగా పడి ఉన్న కొడుకును పట్టుకుని ఒక తల్లి పిలుస్తూనే ఉంది.. నాన్నా ఊరెళ్లొస్తానన్నావు.. ఎప్పుడొస్తావురా.. నీ కోసం నిన్న రాత్రి నుంచి చూస్తూనే ఉన్నా.. రారా వెళ్లిపోదాం! ఇదీ ఒక తండ్రి వేదన.. అన్నయ్యా.. ఇక నాకు దిక్కెవరు.. నువ్వు లేకుండా నేనుండలేను.. అమ్మా నాన్నా లేరు.. నేను నీ దగ్గరికే వచ్చేస్తా.. ఇదీ ఒక చెల్లి వేదన.. ఎటు చూసినా ఆర్తనాదాలే.. పిల్లల కోసం ఎదురుచూపులే.. క్షేమంగా బయట పడాలని మొక్కుబడులే.. ఇవేమీ ఫలించలేదు.. గల్లంతైన ఎనిమిది మందిలో ఏడు మృతదేహాలు లభ్యమయ్యాయి. తమ ఆశలు సమాధి చేసిన బిడ్డలను గుండెలకు హత్తుకుని.. దేవుడా ఇక మాకు దిక్కెవరు.. మేం ఎందుకు బతకాలంటూ రోదించారు.. వారిని ఆపడం ఎవరితరం కాలేదు.. ఒక్కసారిగా కన్నీరు.. గోదారైంది..!

- ఏడుగురి మృతదేహాలు లభ్యం
- కానరాని క్రాంతి మాన్యువల్ ఆచూకీ
- నేడు గాలింపు కొనసాగింపు
- కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు
- మాకు దిక్కెవరంటూ రోదనలు

(అమలాపురం/ముమ్మిడివరం -ఆంధ్రజ్యోతి)

నిన్నటి వరకూ తమ కళ్లెదుటే ఆడుతూ పాడుతూ తిరిగారు..ఆనందంగా వారి మధ్యనే గడిపారు.. అంతలోనే మృత్యువు ముంచుకొచ్చింది.. 8 మందిని ముంచేసింది.. గోదారమ్మ సాక్షిగా తరలిరాని లోకాలకు తీసుకెళ్లిపోయింది. ఏడు మృతదేహాలు సోమవారం లభ్యం కాగా గౌతమి గోదావరి తీరం మృతుఘోషతో మార్మోగింది. కుటుంబీకుల ఆర్తనాదాలతో దద్దరిల్లిపోయింది. బాధిత కుటుంబీకుల కన్నీళ్లు గోదావరి ప్రవాహంలా మారాయి. కె.గంగవరం మండలం శేరిలంకలో ఒక ఫంక్షన్‌కు 14 నుంచి 20 సంవత్సరాలు వయసు కలిగిన 11 మంది హాజరయ్యారు. భోజన విరామం అనంతరం సాయంత్రం వేళ ముమ్మిడివరం మండలం కమిని శివారు సలాదివారిపాలెం వద్ద ఉన్న గౌతమి నదిలో సరదాగా స్నానాలకు దిగారు. కాకినాడ, మండపేట, ఐ.పోలవరం ప్రాంతానికి చెందినవారు స్నానం కోసం నదిలో దిగి ఒక్కొక్కరిగా మొత్తం ఎనిమిది మంది కొట్టుకుపోయారు. ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సోమవారం రాత్రి నుంచి 11 గంటల వరకు పడవలపై గాలింపు చేపట్టారు. అయినా ఆచూకీ లభ్యంకాలేదు. మంగళవారం ఉదయం నుంచే 35 మంది సభ్యులతో కూడిన ఎన్డీఆర్ఎఫ్ సభ్యుల బృందం, 10 మందితో కూడిన క్విక్ టీమ్, రెండు బృందాలు అగ్నిమాపకదళ సిబ్బంది, రెండు స్పీడ్‌బోట్లు, రెండు హైస్పీడ్‌బోట్లు, ఐదు ఇంజను బోట్లతో పాటు స్థానిక మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఐ.పోలవరం, కాట్రేనికోన ఎస్ఐలు ఎం.రవీంద్రబాబు, ఐ.అవినాష్, ముమ్మిడివరం తహశీల్దార్ ఎంవీ సుబ్బలక్ష్మి సమక్షంలో వైద్యులు నిఖిత, పృథ్వి, కౌశిక్, సాయిశృతి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను ఒక్కొక్కటిగా బంధువులకు అప్పగించారు. మృతదేహాల గాలింపు సహాయక చర్యలను అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. అమలాపురం, రామచంద్రపురం ఆర్డీవోలు కె.మాధవి, డి.అఖిల, రామచంద్రపురం, అమలాపురం డీఎస్పీలు బి.రఘువీర్, టీఎస్ఆర్కే ప్రసాద్, రామచంద్రపురం, ముమ్మిడివరం సీఐలు వెంకట నారాయణ, ఎం.మోహన్‌కుమార్, ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్, కె.గంగవరం ఎస్ఐ జానీబాషా సంఘటనా స్థలంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి డ్రోన్ల సాయంతో గోదావరి తీరంలో మారుమూల సైతం శోధించారు. ఇలా సాయంత్రానికి ఏడు మృతదేహాలను వెలికితీసి ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయిన తరువాత బంధువులకు అప్పగించారు. ఇక కాకినాడకు చెందిన సబ్బతి క్రాంతిమాన్యువల్ (19) ఆచూకీ కోసం గాలింపు చర్యలు సాయంత్రం వరకు కొనసాగాయి. చీకటి పడడంతో మంగళవారం రాత్రి గౌతమీ నదిలో గాలింపు చర్యలను నిలిపివేశామని తిరిగి బుధవారం ఉదయం గాలింపు కొనసాగుతుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.




తీరని వేదన : ముమ్మిడివరం ఆసుపత్రి వద్ద రోదిస్తున్న మృతుల కుటుంబీకులు

ఏ మృతదేహం.. ఎక్కడ..

గోదావరిలో సోమవారం 8 మంది గల్లంతవ్వగా మంగళవారం ఉదయం 11గంటల వరకూ ఒక్క మృతదేహం లభ్యం కాలేదు.. రెస్క్యూ సిబ్బందికి ఏం చేయాలో పాలుపోలేదు. చివరకు స్పీడ్ బోటు తెచ్చి గోదావరిలో పోనివ్వడంతో ఒక్కొక్కటిగా ఏడు మృతదేహాలు బయటపడ్డాయి. ఐ.పోలవరం మండలం ఎర్రగరువుకు చెందిన వడ్డి మహేష్ (15) మృతదేహం సంఘటనా స్థలానికి 600 మీటర్ల దూరంలో పశువుల్లంక-సలాదివారిపాలెం వారధి సమీపంలో లభ్యమైంది. సబ్బతి పాల్‌అభిషేక్ (18) మృతదేహం గేదెల్లంక ఉత్తరవాహిని పుష్కరరేవు సమీపంలో లభించింది. ఎలిపే మహేష్ అలియాస్ బాబు (15) మృతదేహం గేదెల్లంకవైపు లభ్యమైంది. ఎలుమర్తి సాయిమహేష్ (20) మృతదేహం గేదెల్లంక ఉత్తరవాహినికి దగ్గరలో లభించింది. కులపాక మల్లేశ్వరవీరవెంకటరోహిత్ (19) మృతదేహం సంఘటనా స్థలానికి 500 మీటర్ల దూరంలో సలాదివారిపాలెం సమీపంలో లభ్యమైంది. తాతపూడి నితీష్‌కుమార్ (18) మృతదేహం సలాదివారిపాలెం వంతెన సమీపంలో లభ్యమైంది. వడ్డి రాజేష్ (13) మృతదేహం దగ్గరలోనే గేదెల్లంక వైపు లభ్యమైంది.

నాకు ధైర్యం నా కొడుకే.. ఇప్పుడేం చేయాలి..



నాకు ఇద్దరు అమ్మాయిలు. ఒక్కగానొక్క కుమారుడు. ఆటో జీవనాధారం. అమ్మాయిలిద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో.. కుమారుడిని ప్రైవేటు కళాశాలలో చదివిస్తున్నా. ఎందుకంటే వాడే నాకు ఆధారం. బీఎస్సీ యానిమేషన్ కోర్సు చేస్తున్నాడు. త్వరలోనే యానిమేషన్ ఎడిటింగ్‌కు వెళ్లి లక్షల్లో సంపాదిస్తా.. చెల్లెళ్ల పెళ్లి చేస్తా.. అధైర్య పడొద్దని ధైర్యం చెప్పి అనంతలోకాలకు వెళ్లిపోయాడంటూ తండ్రి రాజు కన్నీటి పర్యంతమయ్యాడు. కొడుకు లేకుండా ఇంటికెళితే నా భార్యకు నేను ఏం సమాధానం చెప్పాలంటూ రాజు గుండెలు అవిసేలా విలపిస్తున్నాడు.

- మృతుడు తాతపూడి నితీష్‌కుమార్ తండ్రి రాజు, కాకినాడ

ఇక.. ఆ చెల్లికి దిక్కెవరు!



చిన్నతనంలోనే రోహిత్ తల్లిదండ్రులను కోల్పోయాడు. మేమే పెంచి పెద్ద చేస్తున్నాం. రోహిత్, అతని చెల్లి బిందుమాధవిని చదివిస్తున్నాం. ఇద్దరు ఒకరికొకరు తోడుగా ఉండేవారు.. చెల్లి బిందు మాధవికి ఎవరు దిక్కెవరంటూ పెంచి పెద్దచేసిన దంపతులు.. అన్నయ్య ఏడంటూ బిందుమాధవి రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

- మృతుడు రోహిత్ పెద్దమ్మ పెదనాన్న, మండపేట

అన్నదమ్ములిద్దరూ ఒకేసారి..



ముమ్మిడివరం/ఐ.పోలవరం, మే 27 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు కావడంతో ఐ.పోలవరం మండలం ఎర్రగరువు నుంచి అమ్మమ్మ కొండేపూడి బాలమ్మ ఊరైన శేరిలంకకు వెళ్లిన అన్నదమ్ములిద్దరినీ గోదారమ్మ మింగేసింది. భీమనపల్లి హాస్టల్‌లో ఉంటూ పది, ఎనిమిదో తరగతి చదువుతున్నారు. వీరి తల్లి భవానీ గల్ఫ్‌లో ఉండగా తండ్రి భైరవస్వామి జి.మూలపొలంలో ఉంటున్నాడు. బిడ్డలిద్దరూ గోదావరి పాలు కావడంతో కుటుంబం రోదిస్తున్న తీరు కంటతడి పెట్టించింది.తల్లి భవాని ఉపాధి నిమిత్తం కువైట్‌లో ఉండగా వీసా లభించకరావడం లేదని తెలిసింది. మృతదేహాలను ఎర్రగరువు తరలించారు.

- వడ్డి మహేష్, రాజేష్‌ల అమ్మమ్మ బాలమ్మ,తండ్రి భైరవస్వామి

పెద్దోడు డబ్బులడిగాడు.. అదే చివరి మాట..



బిడ్డలిద్దరినీ ఎంతో గారాబంగా పెంచాం. స్నేహితుల ఇంట్లో ఫంక్షన్‌కు వెళుతున్నామని పెద్దోడు క్రాంతి మాన్యుయల్ అంటే ఫోన్‌పే చేశా. అదే చివరి మాట.. చిన్నోడు పాల్ అభిషేక్‌తో కనీసం మాట్లాడలేకపోయా. ఎంతో ఆనందంగా వేడుకకు వెళ్లి గోదావరిలో గల్లంతయ్యారు. నా బిడ్డలు లేకుండా నేను ఏ ముఖం పెట్టుకుని ఇంటికి వెళ్లగలను అంటూ తండ్రి రమేష్ బోరున విలపిస్తున్నాడు. చిన్నోడు అభిషేక్ మృతదేహం లభ్యంకాగా పెద్దోడు క్రాంతి ఆచూకీ లభ్యంకాక తండ్రి రమేష్ పడుతున్న వేదన అంతా ఇంతా కాదు.

- మృతుడు సబ్బిత పాల్ అభిషేక్ తండ్రి రఘుపలు, పాస్టర్, కాకినాడ

చేతికందకుండాపోయాడు..



నాకు ఇద్దరు కుమారులు.. చిన్నోడు సాయి మహేష్ ఒంగోలులో ఫిజియోథెరపీ చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో ఇంటికి వచ్చాడు. స్నేహితులతో కలిసి శేరిలంకలో జరిగిన వేడుకకు వెళ్లాడు. ఇలా విగతజీవిగా మారాడని ప్రసాద్ దుఃఖంతో కుమిలిపోతున్నాడు.

- మృతుడు ఎలుమర్తి సాయిమహేష్ తండ్రి ప్రసాద్, కాకినాడ

అమ్మ గల్ఫ్‌లో..తండ్రి పట్టించుకోడు..



ఉపాధి నిమిత్తం తల్లి వెంకటలక్ష్మి ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటుంది. తండ్రి రమేష్ కుటుంబాన్ని ఎప్పటి నుంచో పట్టించుకోవడం లేదు. మహేష్ కె.గంగవరం మండలం శేరిలంకలో అమ్మమ్మ కొండేపూడి మర్లమ్మ వద్ద ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. మిత్రులతో కలిసి సరదాగా వెళ్లిన మహేష్ అనంత లోకాలకు వెళ్లిపోవడం తట్టుకోలేకపోతున్నామని పెదనాన్న గెడ్డం నాగరాజు ప్రభుత్వాసుపత్రి వద్ద బోరున విలపిస్తున్నాడు.

- మృతుడు ఎలిపే మహేష్ పెదనాన్న గెడ్డం నాగరాజు

రావిలంకలో గోదావరి వద్ద గుమిగూడిన బాధిత కుటుంబీకులు, అధికారులు


కేతా ప్రవీణ్ సూర్యతేజ పాల్‌కుమార్

మరో విషాదం

- గోదారిలో ముగ్గురు బాలురు గల్లంతు
- అందరూ కోనసీమ జిల్లావాసులే
- ఆచంట మండలం రావిలంకలో ఘటన

పి.గన్నవరం, మే 27 (ఆంధ్రజ్యోతి): ఆ కన్నీళ్లు ఇంకా ఆరనేలేదు.. మృతదేహాలు లభ్యంకాలేదు.. గోదావరిలో మరో విషాదం నెలకొంది.. మరో ముగ్గురు బాలురు గల్లంతవడంతో తీవ్ర విషాదం నెలకొంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంక దిగువన ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దు ప్రాంతం రావిలంకలో గత ఐదు రోజులుగా ఐదుగురు యువకులు స్నానాలు చేస్తున్నారు. యథావిధిగా మంగళవారం ఐదుగురు బాలురు స్నానానికి వెళ్లగా ముగ్గురు గల్లంతయ్యారు. మిగిలిన ఇద్దరు బయటపడ్డారు. నాగుల్లంక శివారు గౌతమ్ నగర్‌కాలనీకి చెందిన కేతా ప్రవీణ్(15), సానబోయిన సూర్యతేజ(12), పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం పెదలంక గ్రామానికి చెందిన నీతిపూడి పాల్‌కుమార్(15)లతోపాటు మరో ఇద్దరు బాలురు రావిలంకలో ఉన్న వశిష్ఠ నదీపాయలో స్నానానికి దిగారు. వారిలో ప్రవీణ్, సూర్యతేజ, పాల్‌కుమార్ గల్లంతు కాగా మిగిలిన ఇద్దరు భయంతో అక్కడ నుంచి వెళ్లిపోతూ దారిలో కొందరికి సమాచారం ఇచ్చారు.ప్రవీణ్ సెల్‌ఫోన్ ఆధారంగా తండ్రి వెంకటేశ్వరరావుకు స్థానికులు సమాచారం అందించారు. వెంకటేశ్వరావుతో పాటు సూర్యతేజ తండ్రి ఏడుకొండలు సంఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రవీణ్, పాల్‌కుమార్‌లు ఇటీవలే పదవతరగతి పాస్ కాగా సూర్యతేజ 8వ తరగతి చదువుతున్నాడు. పాల్‌కుమార్ తండ్రి మూడేళ్ల కిందట ప్రమాదంలో మృతిచెందగా తల్లి మహాలక్ష్మి ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటుంది. సోదరి దుర్గాభవాని ఉంది. పాల్‌కుమార్ నానమ్మ సత్యవతి సంరక్షణలో ఉంటున్నాడు. మూడు కుటుంబాలకు వీరంతా ఒక్కొక్కరే కాగా పాల్ కుమార్‌కు సోదరి ఉంది. పాల్‌కుమార్ వేసవి సెలవుల నిమిత్తం నెల రోజులు కిందట సూర్యతేజ ఇంటికి వచ్చాడు. ఘటనా స్థలం పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పరిధిలో ఉన్నప్పటికీ గల్లంతైన బాలురది కోనసీమ కావడంతో స్థానిక అధికారులు చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అక్కడకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు.

కొడుకు, మేనల్లుడు గల్లంతయ్యారు..



సూర్యతేజ ఒక్కగానొక్క కొడుకు..పౌల్ రాజ్ కుమార్ నా మేనల్లుడు.. ఈ ప్రమాదంలో ఇద్దరూ గల్లంతయ్యారు.ఇంట్లో తెలియ కుండా గోదావరి వద్దకు వచ్చేశారు. నా కుమారుడు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు.

- సూర్యతేజ తండ్రి ఏడుకొండలు

నాకు ఒక్కడే కుమారుడు..



నాకు ప్రవీణ్ ఒక్కడే సంతానం. ఇటీవలే పదవ తరగతి పాసయ్యాడు. హైదరాబాద్‌లో ఉంటున్న నా సోదరుడి వద్దకు ఎలక్ట్రికల్ పని నిమిత్తం పంపుదామని అనుకుంటున్నా. ఇంతలోనే ఘోరం జరిగిపోయింది.

- ప్రవీణ్ తండ్రి వెంకటేశ్వరరావు


ప్రమాదం జరిగిన రావిలంకలో పశ్చిమగోదావరి ఎస్పీ నయింఅస్మీతోపాటు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



కాకినాడ పార్లమెంట్ రిజిస్ట్రేషన్ కేంద్రం


వేదికపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



మంత్రి లోకేశ్‌తో సీనియర్ నేత యనమల, ఎమ్మెల్యే చినరాజప్ప


పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న చంద్రబాబు.. చిత్రంలో నవీన్, చినరాజప్ప

మహానాడులో మనవాళ్లు!

గతేడాది టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా కడపలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు మన జిల్లా నుంచి టీడీపీ శ్రేణులు భారీస్థాయిలో తరలివెళ్లాయి. పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని సందడి చేశారు. వేదికపై మనవాళ్లు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో ముచ్చటిస్తూ.. ఇతర మంత్రులతో మాట్లాడుతూ కనిపించారు.


మహానాడులో ఎంపీ సానా సతీష్, జ్యోతుల నవీన్, ఎస్వీఎస్ఎన్ వర్మ, ఎమ్మెల్సీ పేరాబత్తుల

కాకినాడలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్: కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), మే 27(ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌కు అవసరమైన అనుమతులు, ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ఏర్పాటుపై జిల్లా క్రీడాప్రాధికారసంస్థ, ఆర్‌అండ్‌బీ ఇంజనీ రింగ్ అధికారులు, కన్సల్టెంట్ ఏజెన్సీ ప్రతినిధులతో మంగళవారం జూమ్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, ఎంపీ సానా సతీష్‌బాబు ప్రతిపాదన మేరకు కాకినాడ డీఎస్ఏ మైదానంలో ఐపీఎల్ సెమీఫైనల్, ఫైనల్‌మ్యాచ్‌ల వీక్షణకు బీసీసీఐ అవకాశం కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు.

వచ్చేనెల 1 నుంచి రేషన్‌షాపులోనే సరుకులు: డీసీఎస్‌వో

కలెక్టరేట్(కాకినాడ), మే 27(ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 1నుంచి రేషన్‌షాపులోనే సరుకుల పంపిణీ జరుగుతుందని డీసీఎస్‌వో రుద్రరాజు సత్యనారాయణరాజు తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లాలో ఉన్నరేషన్‌డీలర్లతో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం జరిగింది.

ఎస్పీ కార్యాలయంలో ఐజీ వార్షిక తనిఖీలు

కాకినాడక్రైం, మే 27(ఆంధ్రజ్యోతి): జిల్లాపోలీస్ కార్యాలయంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ మంగళవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఆయనకు ఎస్పీ జి.బిందుమాధవ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా స్క్వాడ్ వార్డుకు చెందిన పోలీస్ జాగిలం ఐజీకి పుష్పగుచ్ఛం ఇచ్చి వినూత్నంగా స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఐజీ జిల్లా పోలీస్ కార్యాలయంలోని పలు విభాగాలైన పరిపాలనా విభాగం, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్బీ, ఐటీ కోర్, డీటీఆర్బీ, పీసీఆర్, ఫింగర్ ప్రింట్స్, గ్రీవెన్స్‌సెల్, జిల్లా సాయుధ దళ విభాగం, మరికొన్ని విభాగాలను సందర్శించి రికార్డును పరిశీలించారు. ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వారి పనితీరుపట్ల ఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లోఉన్న ప్రమోషన్స్‌కోసం హెడ్‌కానిస్టేబుళ్ల వినతిపత్రాలు సమర్పించగా వాటిని స్వీకరించి త్వరలోనే వారి సమస్యలను పరిష్కరిస్తామని ఐజీ హామీఇచ్చారు. అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిబాబు పాల్గొన్నారు.


పోలీస్ అధికారులకు సూచనలు చేస్తున్న ఐజీ అశోక్‌కుమార్



మహానాడు సంబరం





కడప గడపలో టీడీపీ మహానాడు కార్యక్రమం తొలిరోజు సంబరంగా సాగింది. మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకతో పాటు విదేశాల నుంచీ వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో కడప గడప పసుపుమయంగా మారింది. ఉదయం ప్రతినిధుల సభకు సభ్యత్వ నమోదుతో మొదలైన కార్యక్రమం సాయంత్రం చంద్రబాబు ప్రసంగంతో ముగిసింది. వందలాది కార్యకర్తలు రక్తదానం చేశారు. లోకేశ్‌తో సెల్ఫీలు, షేక్‌హ్యాండ్ కోసం కార్యకర్తలు, అభిమానులు ఎగబడ్డారు. వేదికపై చంద్రబాబు, లోకేశ్ మాట్లాడుతున్నంతసేపూ జనం కేరింతలు కొట్టారు. 'ఈసారి కడప కూడా మాదే', యువగళం సక్సెస్ తదితర ప్లకార్డులను, ఫ్లెక్సీలను కార్యకర్తలు ప్రదర్శించారు. వేలాదిగా తరలివచ్చిన జనానికి మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహానాడు సంబరంగా సాగింది. రెండోరోజు మహానాడు కోసం అందరూ ఉత్సాహంగా ఎదురుచూస్తూ వారికి కేటాయించిన విడిది కేంద్రాల్లో బస చేశారు.





ప్రశాంతంగా ముగిసిన ఈఏపీసెట్

జేఎన్టీయూకే, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో మంగళవారం ప్రశాంతంగా ముగిసిందని కన్వీనర్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. రెండు సెషన్లలో మూడు జిల్లాల్లోని 9 కేంద్రాల్లో మొత్తం 2,068 మంది విద్యార్థులకు 1,993 మంది హాజరుకాగా 75 మంది గైర్హాజరయ్యారు.

కాకినాడ జిల్లాలోని ఐదు కేంద్రాల్లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షకు 901 మంది విద్యార్థులకు 866 మంది హాజరు కాగా 35 మంది గైర్హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు అన్ని సెషన్లకు కలిపి 3,683 మంది విద్యార్థులకు 3,431 మంది హాజరు కాగా 252 మంది గైర్హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగంలో అన్ని సెషన్లకు కలిపి 8,987 మందికి 8,666 మంది హాజరు కాగా 321 మంది గైర్హాజయ్యారు.

తూర్పు గోదావరి జిల్లాలోని రెండు కేంద్రాల్లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షకు 762 మందికి 732 మంది హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు అన్ని సెషన్లకు కలిపి 2,585 మందికి 2,387 మంది హాజరు కాగా 198 మంది గైర్హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగంలో అన్ని సెషన్లకు కలిపి 7,649 మందికి 7,416 మంది హాజరు కాగా 233 మంది గైర్హాజరయ్యారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రెండు కేంద్రాల్లో ఉదయం నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షకు 405 మందికి 395 మంది హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు అన్ని సెషన్లకు కలిపి 1,601 మందికి 1,510 మంది హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగంలో అన్ని సెషన్లకు కలిపి 4,036 మందికి 3,891 మంది హాజరు కాగా 145 మంది గైర్హాజరయ్యారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఫీ

'క్రికెట్ అసోసియేషన్‌పై రాజకీయాలు చేయడం సరికాదు'

కార్పొరేషన్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ అసోసియేషన్‌పై రాజకీయాలు చేయడం సరికాదని ది ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రంజీ మాజీ ప్లేయర్ రఫీ, సెక్రటరీ పి.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ అప్పారావు పేర్కొన్నారు. కాకినాడ ఆర్ఎంసీ మైదానంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 1998 నుంచి 2016 వరకు బాపిరాజు విజయకుమార్ తదితరులు అసోసియేషన్‌ను దీర్ఘకాలికంగా నిర్వహించి అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. అటువంటి వారు ప్రస్తుత అసోసియేషన్‌పై చేసిన అసత్య ఆరోపణలను ఖండించారు. గత అసోసియేషన్ సమయంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నుంచి వచ్చిన నిధులకు సంబంధించి ఆడిట్ నివేదిక లేదన్నారు. ప్రస్తుత రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి, ఎంపీ సానా సతీష్ సహకారంతో అసోసియేషన్‌కు నిధులు వచ్చాయన్నారు. రెండున్నర సంవత్సరాలుగా ఎటువంటి నిధులూ రాక పోవడంతో అప్పులు చేసి అసోసియేషన్ నిర్వహించామన్నారు. అటువంటి తమ పై నిధులు కాజేశామంటూ ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. సానా సతీష్ సహకారంతో వచ్చిన నిధులతో గ్రౌండ్ అభివృద్ధితో పాటు కొత్త పిచ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. మీడియా సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ మెట్ట వెంకటేష్, పలువురు ప్లేయర్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఒప్పంద అధ్యాపకులనుద్దేశించి మాట్లాడుతున్న రిజిస్ట్రార్ రవీంద్రనాథ్

రెండో రోజుకు ఒప్పంద అధ్యాపకుల నిరసన

జేఎన్టీయూకే, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూలో యూసీఈకే, వర్సిటీ ఒప్పంద అధ్యాపకులు తమను గతంలో మాదిరిగానే కొనసాగించాలని కోరుతూ చేపట్టిన నిరసన మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సమస్యపై రెక్టార్, రిజిస్ట్రార్, మాజీ వీసీ, ప్రిన్సిపాల్, ఇతర అధికారులు కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమావేశం నిర్వహించి చర్చించినప్పటికీ పరిష్కారం కాలేదు. మంగళవారం రాత్రి 8 గంటలకు కూడా వర్సిటీ, కళాశాల అధికారులు సమస్యను పరిష్కరించకపోవడంతో నిరసన కొనసాగిస్తామని ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ సుధీర్‌కుమార్ తెలిపారు. తమ నిరసనకు రాష్ట్ర ఒప్పంద అధ్యాపకుల సంఘం మద్దతు తెలిపిందన్నారు. రివ్యూ అని చెప్పి తమకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు.

పురాతన రావి చెట్టు... మల్లేశ్వరం టు విదేశం



పురాతన రావి చెట్టును లారీలో తరలిస్తున్న దృశ్యం

పెరవలి, మే 27 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం మల్లేశ్వరంలో పురాతన వినాయకుడి గుడి పునర్నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయం పక్కన వందేళ్ల పైబడిన రావి చెట్టును తొలగించారు. దీనిని ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం విదేశానికి తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ చెట్టు పవిత్ర వాతావరణానికి ముఖ ద్వారంగా ఉండేది. చెట్ల వేర్లకు ఎటువంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మూడు క్రేన్ల సహాయంతో చెట్టును లారీపై ఉంచి ప్రస్తుతం కడియపులంక తరలించారు. అక్కడ తాత్కాలికంగా పునర్వితరణ చేసిన అనంతరం విదేశాల్లో భారతీయులు నిర్వహిస్తున్న దేవాలయం వద్ద ప్రతిష్ఠించనున్నారు.

రైల్వే హ్యాండ్‌బాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్స్



పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన భారతీయ రైల్వేస్ జట్టు

కొవ్వూరు, మే 27(ఆంధ్రజ్యోతి): రైల్వే 36వ ఫెడరేషన్ కప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో భారతీయ రైల్వేస్ పురుషులు, మహిళల జట్లు బంగారు పతకాలు సాధించినట్టు కోచ్ మద్దుకూరి సుధాకర్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన సుధాకర్ రాజమహేంద్రవరం రైల్వే సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. భారతీయ రైల్వే పురుషులు, మహిళలు హ్యాండ్‌బాల్ టీంలకు కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రైల్వే 36వ ఫెడరేషన్ కప్ (పురుషులు, మహిళలు) హ్యాండ్‌బాల్ పోటీలు ఉత్తరప్రదేశ్‌లో ఈనెల 23నుంచి 26 వరకు జరిగాయి. ఈ పోటీల్లో 10 పురుషుల జట్లు, 8 మహిళల జట్లు, 3 డిపార్టుమెంటు జట్లు (రైల్వేస్, సర్వీసెస్, సీఐఎస్ఎఫ్) కలిపి 10 జట్లు పాల్గొన్నాయి. వీటిని 2 గ్రూపులుగా విభజించారు. భారతీయ రైల్వేస్ టీంని గ్రూప్ బీలో ఉంచారు. ఈగ్రూపులో మొత్తం 5 టీములు పాల్గొన్నాయి. భారతీయ రైల్వేస్ చండీగర్, చత్తీస్‌గడ్, పంజాబ్, సీఐఎస్ఎఫ్ టీములను ఓడించి సెమీ ఫైనల్‌లో ప్రవేశించి సర్వీసెస్ టీంపై 21-18 తేడాతో విజయం సాధించింది. ఫైనల్స్‌లో సీఐఎస్ఎఫ్‌తో తలపడి 26-17 తేడాతో విజయం సాధించి, బంగారు పతకం సాధించింది. రెండో స్థానంలో సీఐఎస్ఎఫ్, మూడో స్థానంలో సర్వీసెస్, ఉత్తరప్రదేశ్ జట్లు నిలిచాయి. మహిళల జట్టు బంగారు పతకం సాధించగా, ఉత్తరప్రదేశ్ రజిత, మూడో స్థానంలో పంజాబ్, గుజరాత్ జట్లు నిలిచినట్టు కోచ్ సుధాకర్ వివరించారు.

పోలేకుర్రులో ముగ్గురికి షోకాజ్ నోటీసులు

కలెక్టరేట్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): ట్రక్కు సీట్ లేకుండా మిల్లుకు ధాన్యం తరలిస్తున్న నేపథ్యంలో తాళ్లరేవు మండలం పోలేకుర్రులో రైతుసేవా కేంద్రంలో ముగ్గురికి షోకాజ్ నోటీసులు జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ దేవుల నాయక్ జారీ చేశారు. దీనిలో డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఉన్నారు.

పోస్టల్‌లో సొమ్ములు భద్రం

గోపాలపురం(నల్లజర్ల), మే 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోస్టల్ శాఖలో ఆర్థిక లావాదేవీలు జరపటం ద్వారా వినియోగదారుల సొమ్ముకు భద్రతా ఉంటుందని తాడేపల్లిగూడెం పోస్టల్ సూపరింటెండెంట్ కె.కృష్ణ అన్నారు. నల్లజర్లలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు, నగదు బదిలీ నిమిత్తం వినియోగదారులు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలన్నారు. జూన్ 5లోపు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు.



రాజమండ్రి సెంట్రల్ జైలులో రాష్ట్ర స్థాయి యోగా సాధన చేస్తున్న దృశ్యం, యోగాసనాలు వేస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

యోగాతో మానసిక ప్రశాంతత

- సంపూర్ణ ఆరోగ్యం: మంత్రి దుర్గేష్
- యోగా నిరంతర ప్రక్రియ: జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రాష్ట్ర స్థాయి యోగా సాధన

రాజమహేంద్రవరం, మే 27(ఆంధ్రజ్యోతి): యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపకరిస్తుందని, ప్రశాంత జీవనానికి బాట వేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయడమే యోగాంధ్ర ముఖ్య ఉద్దేశమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జీవ వైవిధ్య పురస్కారం పొందిన రాజమండ్రి సెంట్రల్ జైలులో మంగళవారం యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర స్థాయి సాధన నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ యోగాను దైనందిన జీవనంలో భాగం చేసుకోవాలన్నారు. గతంలో గుజరాత్‌లో 1,23,000 మందితో యోగా సాధన చేసి రికార్డు నెలకొల్పారని, విశాఖలో 5లక్షల మందితో సాధన చేసి ఆ రికార్డును తిరగరాస్తామన్నారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగా ప్రయోజనాలు పొందాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం యోగాంధ్రకు శ్రీకారం చుట్టిందన్నారు. యోగా కులమతాలకు అతీతమైనదని, శరీరాన్ని, మనసును సమన్వయపరచడం ద్వారా మంచి జీవనం అలవడేలా చేస్తుందన్నారు. ఐదు రోజులపాటు ప్రధాన శిక్షకులకు శిక్షణ ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఋషులు ప్రవచించిన విద్య యోగా అన్నారు. ఏనాటికైనా భారత్ విశ్వ గురు స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. గిన్నిస్ రికార్డు గ్రహీత కేఎల్‌వీ శ్రీధర్ రెడ్డి యోగాసనాలు వేయించారు. కారాగార పర్యవేక్షకులు ఎస్.రాహుల్ మాట్లాడుతూ ప్రిజన్స్ అనే ఇతివృత్తంతో చేపట్టిన ఈ యోగా సాధనలో మొత్తం 1500 మంది వివిధ ఆసనాలు వేశారన్నారు. జైలులోని ఖైదీల్లో మంచి పరివర్తన తీసుకొచ్చే కృషితోపాటు జీవవైవిధ్య రక్షణకు కృషి చేస్తున్నామన్నారు. జైలులో నిత్యం యోగా సాధన జరుగుతుందని, యోగా వల్ల ఉల్లాసమైన, ఆరోగ్యకర జీవనం అలవడుతుందన్నారు. తొలుతగా జైలులోని పరిశ్రమలు, వ్యవసాయ ఉత్పత్తులను మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్, జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, జేసీ చిన్నరాముడు, అదనపు ఎస్పీ రమేశ్ బాబు, డీఆర్వో సీతారామ మూర్తి, జైలు అధికారులు రత్నరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడు పిలిచాడని...

● శుభకార్యానికి వెళ్లి విగతజీవులుగా మారిన కాకినాడ యువకులు..
● పాల్ మృతదేహం లభ్యం, క్రాంతి కోసం వెతుకులాట



ముమ్మిడివరంలో పోలీసుల వద్ద విలపిస్తున్న క్రాంతి, పాల్‌ల తల్లిదండ్రులు

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

వారందరూ 20 ఏళ్లలోపు యువకులే.. ఏదొక విభిన్న రంగంలో నిష్ణాతులే.. ఒకరు గిటారు ప్లేయర్ అయితే.. మరొకరు కీబోర్డ్ ప్లేయర్, మరొకరు సింగర్.. ఇలా తమ తమ టాలెంట్‌ను చూపేవారే.. క్రాంతి, పాల్ ఇద్దరూ అన్నదమ్ములు కాగా, వీరికి అభి, సాయి, నితీష్, మహేష్, రాజేష్, రోహిత్, కరుణకుమార్ వీళ్లందరూ క్రాంతి, పాల్‌ల తండ్రి సబ్బిత రఘు ఏలు కాకినాడ జగన్నాథపురం గోలీల పేటలో నిర్వహించే మెరిట్ మోరియా మినిస్ట్రీస్ చర్చికి వస్తుంటారు. క్రాంతి రిథమ్ ప్యాడ్ ప్లేయర్ కాగా, పాల్ మంచి గాయకుడు. క్రీస్తు కీర్తనల ఆలాపనలో దిట్ట. తల్లిదండ్రులకు పిల్లలంటే పంచ ప్రాణాలు. ఇక్కడకు వచ్చే పిల్లలను కూడా తమ పిల్లల్లాగే చూసుకునేవారు రఘు ఏలు. అం దరూ కలిసే భోజనం చేసేవారు. ఎక్కడికైనా సరదాగా వెళ్లేవారు. అలా ఈ యువకుల మధ్య స్నేహ బంధం బలపడింది. ఈ నేపథ్యంలోనే తమ చర్చిలో తమతో పాటు ఉండే అభి అనే యువకుడి చెల్లి శుభకార్యానికి క్రాంతి, పాల్, దాసరి కరుణకుమార్‌లు కారులో కాకినాడ జగన్నాథపురం గోలీలపేట నుంచి బయల్దేరారు. ఉదయం 10.30 గంటలకు కారులో బయల్దేరిన వీరు.. అక్కడికి క్షేమంగా చేరుకున్నారు. సరదాగా గడిపారు.. ఇంతలోనే ఘోరం జరిగిపోయింది. అందరితో మంచిగా ఉండే పాస్టర్ కుటుంబంలో ఇలా జరగడం దారుణం అంటూ స్థానికులు కన్నీటిపర్యంతమవుతున్నారు. మరోవైపు ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్ల లు ఇలా విగతజీవులుగా మారడంపై ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని ఓదార్చడం ఎవరి వల్ల కావడం లేదు.

ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో గాలింపు

గోదావరి నదిలో ఎనిమిది యువకులు గల్లంతు కాగా మంగళవారం సాయంత్రం వరకు ఏడుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. కాకినాడకు చెందిన పాస్టర్ సబ్బతి రమేష్ ఇద్దరు కుమారులు గోదావరిలో గల్లంతు కాగా ఇప్పటికే చిన్న కుమారుడు పాల్‌అభిషేక్ మృతదేహం లభ్యమైంది. పెద్దకుమారుడైన క్రాంతిమాన్యువల్ ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. ఇప్పటి వరకు లభ్యమైన ఏడు మృతదేహాల్లో క్రాంతి మాన్యువల్ ఆచూకీ మాత్రం ఇంకా లభ్యం కాకపోవడంతో అతని కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు ఇతర సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు.

ప్రమాదానికి కారణాలివే..

ముమ్మిడివరం, మే 27 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదిలో ఎనిమిది యువకులు గల్లంతు ప్రమాదానికి అవగాహనా లోపం కొంత. ఇసుక తీసిన గోతులు కొంత కారణం. గౌతమీ గోదావరి నదీ పాయలో ఇసుక కోసం అక్రమ తవ్వకాలు సాగించడంతో వాటిని గమనించకుండా స్నానానికి దిగినవారు ప్రవాహ వేగంలో మునిగి మృత్యువాత పడుతున్నారు. ముమ్మిడివరం మండలం గేదెల్లంక ఉత్తరవాహిని పుష్కరవాహిని వద్ద, సలాదివారిపాలెం వద్ద నదీ పాయలో ఇసుకను తీసి అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో పెద్దపెద్ద గోతులు ఏర్పడి నీటిలో స్నానానికి దిగినవారికి అవి కనిపించక ప్రవాహ వేగానికి కొట్టుకుపోతున్నారు. గోదావరి పాటు సమయంలో ఇవి కనిపించినా పోటు సమయంలో నీరు ఎక్కువగా ఉండడంతో గోతులు కనిపించవు. సోమవారం కమిని సమీపంలోని సలాదివారిపాలెంలో జరిగిన ప్రమాదానికి కూడా ఇది కొంత కారణంగా చెప్పవచ్చును. దూర ప్రాంతం నుంచి వచ్చిన ఆ యువకులకు గోదావరి లోతు గానీ, ప్రవాహ వేగంగా అంచనా లేకపోవడంతో ఒకరి తరువాత ఒకరు స్నానానికి దిగి గల్లంతవుతూ వచ్చారు. ఆ ప్రాంతంపై అవగాహన ఉన్నా అక్కడ ఉన్న స్థానికులు ఆ ప్రాంతం గురించి ముందుగా చెప్పి ఉన్నా ఇంత ప్రమాదం, ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని పేర్కొంటున్నారు.



కోనసీమ జిల్లా సలాదివారిపాలెం వద్ద గోదావరి నది వద్ద మృతదేహాల కోసం చూస్తున్న కుటుంబసభ్యులు

గోదావరిలో గల్లంతైన నితీష్ మృతి



నితీష్ (ఫైల్‌ఫొటో)



గురజనాపల్లిలో విషాదఛాయలు

నితీష్ మృతదేహం వద్ద బోరున విలపిస్తున్న తల్లి, కుటుంబసభ్యులు

కరప, మే 27 (ఆంధ్రజ్యోతి) : కాకినాడ జిల్లా కరప మండలం గురజనాపల్లికి చెందిన తాతపూడి నితీష్ (18) ఇదే ఘటనలో మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తాతపూడి రాజు, వరలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు నితీష్ ఉన్నారు. రాజు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాకినాడలోని సంజీవ్ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ చదువుతున్న నితీష్ చలాకీగా ఉండేవాడు. అందరితో కలుపుగోలుతనంగా ఉండే నితీష్ గిటా రిస్ట్‌గా ప్రావీణ్యం సాధించాడు. మంచి సృజనాత్మక ఆలోచనలు ఉన్న యువకుడే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం, సామాజిక అంశాలపై వీడియోలు తీయ డం ఇతడికి అలవాటు. ఈ నేపథ్యంలోనే ఓ షార్ట్ ఫిలిం కూడా తీసినట్టు చెబుతున్నారు. నితీష్ మృతిచెందిన విషయాన్ని నమ్మలేని అతడి తల్లి వరలక్ష్మి ఇంట్లోనే ఉండిపోయి బోరున విలపించింది. పోస్టుమార్టం అనంతరం మంగళవారం సాయంత్రం మృతదేహం అంబులెన్స్‌లో గురజనాపల్లి చేరుకుంది. నితీష్ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, ఇద్దరు అక్కలు బోరున విలపించారు. వారి ఆక్రందనలను చూసి స్థానికులు కూడా కన్నీటిపర్యంతమయ్యారు.



నితీష్ ఇంటి వద్ద విషాదఛాయలు

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య



దొరబాబు మృతదేహం

కాకినాడ క్రైం, మే 27 (ఆంధ్రజ్యోతి): కడుపు నొప్పి తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం కాకినాడలో జరిగింది. కాకినాడ వార్పు రోడ్డులోని ప్రేజర్‌పేట నాలుగో వీధికి చెందిన వనమాడి దొరబాబు (45) ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి మరింత తీవ్రతరం కావడంతో తట్టుకోలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య బయటి నుంచి వచ్చి చూసేసరికి భర్త ఫ్యాన్‌కు వేళాడుతూ విగతజీవిగా ఉండడం గమనించి హుటాహుటిన జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే దొరబాబు మృతి చెందినట్టు అత్యవసర విభాగ వైద్యులు నిర్ధారించారు. కాకినాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య హేమలత, కుమారులు మోజెస్, శ్యామ్ సంతోష్ ఉన్నారు.

హోంగార్డ్‌పై సస్పెన్షన్ వేటు?

పెద్దాపురం, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.రాంబాబును పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్టు తెలిసింది. దీనికి సంబంధించి ఈనెల 23వ తేదీన కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయినట్టు సమాచారం. పట్టణంలో వ్యభిచార గృహాల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు అందడంతో హోంగార్డుపై విచారణ జరిపినట్టు తెలిసింది. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఇచ్చిన నివేదికల ఆధారంగా అతడిని సస్పెండ్ చేసినట్టు తెలియవచ్చింది. తనపై విచారణ జరుగుతున్నట్టు తెలుసుకున్న రాంబాబు సెలవు పెట్టి వెళ్లాడు. దీంతో రాంబాబును జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిచి సస్పెన్షన్ ఆర్డర్ అందజేసినట్టు తెలిసింది.

పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

తాళ్లరేవు, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నీలపల్లిలో పేకాట శిబిరంపై కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ బృందం మంగళవారం దాడి చేసింది. పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.3,010 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు.

500 కిలోల నల్లబెల్లం పట్టివేత

ప్రత్తిపాడు, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వేములపాలెం గ్రామంలో సారా తయారీకి రవాణా చేస్తున్న 500కిలోల నల్లబెల్లం, ఆటోను స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ కృష్ణకుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎక్సైజ్ సీఐ పి.శివప్రసాద్, ఎస్ఐ వంశీరామ్, సిబ్బంది వేములపాలెంలో ఆటోను సీజ్ చేసి 500కిలోల నల్లబెల్లాన్ని, గ్రామంలో 40లీటర్ల సారా కూడా స్వాధీన పరుచుకున్నారు. ఈ ఘటనలో పురోషోత్తం, రాజబాబు, తుట్ట అప్పలరాజు, గుడివాడ శ్రీనివాసరావు, బాదం సుబ్బారావులను అరెస్ట్ చేసినట్టు సీఐ శివప్రసాద్ తెలిపారు.



వేములపాలెంలో నల్లబెల్లంతో ఆటోను స్వాధీనం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పుట్టెడు దుఃఖంలో సైతం పరోపకారం

● యువకుడి బ్రెయిన్ డెడ్ ● అవయవ దానానికి అంగీకరించిన కుటుంబం



శివనారాయణ (ఫైల్‌ఫోటో)

సర్పవరం జంక్షన్, మే 27 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై నుంచి కింద పడటంతో బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాలను ముగ్గురికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముం దుకొచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడి పల్లపు వీధికి చెందిన నున్న శివనారాయణ (27) తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఒక వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ నెల 24వ తేదీ రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తూ మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్ర గాయాలతో ఉన్న శివనారాయణను తొలుత స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనం తరం అక్కడి వైద్యుల సూచన మేరకు సోమవారం కాకినాడ సర్పవరం జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య శిరీష చేయూత సంస్థలో సభ్యురాలిగా ఉంది. బ్రెయిన్ డెడ్‌పై సమాచారం తెలుసుకున్న చేయూత సంస్థ అధ్యక్షుడు మొండి రవికుమార్ శివనారా యణ భార్య, తల్లి విజయలక్ష్మి, సోదరుడు వీరబాబులకు అవయవదానంపై అవగాహన కల్పించడంతో సమ్మతించారు. దాంతో పుట్టెడు దుఃఖంలో సైతం తమ బిడ్డ భౌతికంగా లేకపోయినా మరో ముగ్గురికి పునర్జన్మ ప్రసాదిస్తే తమకు అదే సంతోషమని భార్య శిరీష, తల్లి విజయలక్ష్మి తెలిపారు. మృతుడు రెండు కిడ్నీల్లో ఒకదానిని విశాఖలోని కిమ్స్ ఆసుపత్రికి గ్రీన్‌ఛానల్ ద్వారా మంగళవారం రాత్రి తరలించారు. మరో కిడ్నీ, లివర్‌ను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. 2 నేత్రాలను బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకి అందజేశారు. వైజాగ్‌కి గ్రీన్‌ఛానల్ ద్వారా అవయవ తరలిం పునకు సహకరించిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎస్‌డీపీవో, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బందికి వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆనందంగా ఆడుకుని.. అంతలోనే కన్నుమూసి..

పాముకాటుకు ఐదేళ్ల బాలుడు మృతి
ర్యాలిలో ఘటన



మృతిచెందిన నాగసూర్య

ఆత్రేయపురం, మే 27(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల బాలుడిని పాము రూపంలో మృత్యువు కబళించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన జనిపిరెడ్డి శ్రీరాములు, నాగలక్ష్మి దంపతులు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి సమీపంలో నివసిస్తున్నారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ శ్రీరాములు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు జనిపిరెడ్డి మోహననాగసూర్య(5)ను కొద్ది నెలల క్రితమే ప్రైవేట్ స్కూల్‌లో చేర్పించారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలతో సరదాగా గడుపుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో మంచం కిందకు వెళ్లి ఆడుకున్నాడు. కానీ ఎంతకీ బాలుడు బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులు గమనించి చూశారు. కింద పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. బాలుడి కాలుపై పాము కాటు కనిపించింది. కుటుంబ సభ్యులు హుటాహుటినా కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి బాలుడు మృతిచెందినట్టు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

బీరు బాటిల్‌తో పీక కోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం



ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

అంబాజీపేట, మే 27(ఆంధ్రజ్యోతి): బీరు బాటిల్‌తో పీక కోసుకుని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోనసీమ జిల్లా అంబాజీపేట పరిధిలోని జయంతినగర్‌కు చెందిన ఈతకోట రవి స్థానిక బస్టాండ్ వెనుక ఉన్న చెట్టు వద్ద బీరుబాటిల్‌ను పగలుగొట్టి ఆ పెంకుతో పీక కోసుకున్నాడు. అక్కడి నుంచి రక్తస్రావంతో బస్టాండ్ వద్దకు వచ్చి స్పృహతప్పి పడిపోయాడు. స్థానికులు అతడ్ని 108లో అమలాపురం ఆసుపత్రికి తరలించారు. రవి పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సిఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నవరంలో ఘనంగా ప్రత్యంగిర హోమం



హోమ పూర్ణాహుతి గావిస్తున్న పండితులు, పాల్గొన్న ఈవో దంపతులు

అన్నవరం, మే 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరంలో రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో మంగళవారం అమావాస్య పర్వదినం పురస్కరించుకుని ప్రత్యంగిర హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించి ప్రత్యంగిరా దేవతను మంత్రపూర్వకంగా ఆవాహనగావించారు. జపములు, పారాయణలు నిర్వహించి 11 గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలందజేశారు. ఈవో సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.

ఘనంగా నేరేళ్లమ్మ జాతర

అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామదేవతగా పూజలందుకుంటున్న నేరేళ్లమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. పరిసరప్రాంతాల నుంచి మహిళా భక్తులు సారె, చీర నైవేద్యాలను సమర్పించారు. దేవస్థానం ఈవో వీర్లసుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.

బుల్లెట్‌పై వచ్చి.. పోలీసులమని బెదిరించి..

దారి దోపిడీ చేసిన ఇద్దరు
అరెస్ట్ చేసిన బొమ్మూరు పోలీసులు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య

రాజమహేంద్రవరం, మే 27 (ఆంధ్రజ్యోతి): హైవేపై బుల్లెట్ వేసుకుని వస్తారు.. వాహనాలకు అడ్డంగా నిలిపి పోలీసులమని బెదిరిస్తారు.. సొమ్మును దోచుకుని ఉడాయిస్తారు... తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు పోలీసులు ప్రత్యేక నిఘాతో ఈ దొంగ పోలీసుల ఆట కట్టించారు. ఈ మేరకు ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య వివరాలను వెల్లడించారు. ఈనెల 25న అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువు హైవే సమీపంలో బుల్లెట్‌పై ఇద్దరు వ్యక్తులు వచ్చి తన బొలెరో వాహనాన్ని అటకాయించారని, తాము పోలీసులమంటూ కత్తితో బెదిరించి రూ.వెయ్యి దోచుకుపోయారని విజయనగరం జిల్లా పెదమానాపురానికి చెందిన కూరాడ శివరాజు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి డీఎస్పీ స్వీయ పర్యవేక్షణలో సీఐ కాశీవిశ్వనాథం ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా రాజవోలు ఏఎంజీ స్కూల్ ప్రాంతానికి చెందిన సిర్ర జాస్పర్ ప్రిన్స్, మామిడికుదురు మండలం ఆదూరుకు చెందిన గుడిసె రాబిన్‌లను నిందితులుగా గుర్తించి పాలచర్ల రోడ్డులో మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ వివరించారు. బుల్లెట్, ఫోల్డింగ్ బటన్ చాకు, రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీళ్లపై గతంలో కూడా దారి దోపిడీ, గంజాయి కేసులు వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్నాయని ఆమె తెలిపారు. కేసులో ప్రతిభ చూపిన సీఐ కాశీ విశ్వనాథం, ఎస్ఐ మురళీ మోహన్ తదితరులను ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ విద్య అభినందించారు.

శుభకార్యానికి వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

కాపవరంలో 8 కాసుల బంగారం, 50 తులాల వెండి చోరీ



బీరువా తెరిచి చిందరవందరగా పడేసిన దృశ్యం

కొవ్వూరు, మే 27 (ఆంధ్రజ్యోతి): బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు దోచేసిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో జరిగింది. కాపవరానికి చెందిన దువ్వాపు రామారావు ఈ నెల 26న ఉదయం 10గంటలకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో శుభకార్యానికి వెళ్లి సాయంత్రం 4 గంటలకు తిరిగివచ్చాడు. ఇంటి వెనుకవైపు తలుపులు తెరచి ఉంటే లోపలికి వెళ్లి చూశాడు. బీరువా తలుపులు తెరచి దుస్తులు, సామాన్లు చిందరవందరగా పడవేసి ఉండడంతో దొంగతనం జరిగిందని గమనించి కొవ్వూరు రూరల్ పోలీసులకు సమాచారం అందించాడు. సుమారు 8 కాసుల బంగారు వస్తువులు, 50 తులాల వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయని ఫిర్యాదు చేశాడు. వెంటనే ఎస్ఐ శ్రీహరిరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీంను రప్పించి దర్యాప్తు ప్రారంభించారు. రామారావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

సినిమా థియేటర్లలో తనిఖీలు

తినుబండారాల నాణ్యత, ధరలపై అధికారుల ఆరా
థియేటర్లలో పారిశుధ్య నిర్వహణ పరిశీలన



కాకినాడ సీఅండ్‌సీ థియేటర్‌లో అర్బన్ తహశీల్దార్, అధికారుల బృందం తనిఖీ

కాకినాడ, మే 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని సినిమా థియేటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాకినాడతోపాటు కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోను సినిమా థియేటర్ల నిర్వహణ, వాటిలో సౌకర్యాలపై ఆయా జిల్లాల అధికారులు మంగళవారం రాత్రి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్ని మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అగ్నిమాపక, ఫుడ్ సేఫ్టీ, పోలీసులు, తూనికలు కొలతలశాఖ అధికారులతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించింది. జిల్లాలో సినిమా థియేటర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, థియేటర్లలో ఆహార నాణ్యత, ధరల నియంత్రణ, టికెట్ ధరలు, తినుబండారాల విక్రయం, థియేటర్ ఫిట్‌నెస్, ఫైర్, ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలించారు. వివరాలను నమోదు చేసుకున్నారు. కాకినాడలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర కాకినాడలోని సీఅండ్‌సీ(చాణుక్య, చంద్రగుప్త) థియేటర్‌ను, కాకినాడ రూరల్, తాళ్లరేవు తహశీల్దార్లు కుమారి, పితాని త్రినాథరావులు దేవీ మల్టీప్లెక్స్ థియేటర్లను తనిఖీ చేశారు. పెదపూడి తహశీల్దార్ పీవీ సీతాపతిరావు, కాకినాడ నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి పృథ్వీచరణ్, తదితరుల బృందం ఆనంద్, గీత్, సంగీత్ థియేటర్లను తనిఖీ చేసింది. నిబంధనల ప్రకారం థియేటర్లను నిర్వహిస్తున్నారా? అన్ని లైసెన్సులు ఉన్నాయా? లేవా? వాష్ రూమ్స్ నిర్వహణ, తినుబండారాల అమ్మకాలు, హాలులో సిట్టింగ్ సౌకర్యవంతంగా ఉందా? ఇలా అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. పలు థియేటర్లలో లోపాలను గుర్తించారు. కాకినాడలోని ఆనంద్, అంజనీ, గీత్, సంగీత్, తిరుమల థియేటర్లను తనిఖీ బృందాలు పరిశీలించాయి. జిల్లాలోని తునిలో శ్రీరామ్, పిఠాపురంలో వెంకటేశ్వర, శ్రీసత్య, ఏలేశ్వరం జయశ్రీ, పెద్దాపురం వీరభద్ర థియేటర్లలోను అధికారుల బృందం తనిఖీలు చేసింది. ఈ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపారు.



కాకినాడ ఆనంద్ సినిమాస్‌లో తనిఖీ చేస్తున్న పెదపూడి ఎమ్మార్వో, నగరపాలక సంస్థ ఎంహెచ్‌వో

ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు పొడిగింపు

సామర్లకోట, మే 27 (ఆంధ్ర జ్యోతి): విజయవాడ- విశాఖల వైపునకు సామర్లకోట మీదుగా వేసవి ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈనెల 25 వరకూ నడుస్తున్న ఆరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను జూన్ 1 నుంచి 27 జూలై వరకూ పొడిగిస్తూ రైల్వే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సామర్లకోట రైల్వే స్టేషన్‌కు అందిన ఉత్తర్వులను ఆంధ్రజ్యోతి సేకరించింది. 08581 నంబరు గల విశాఖ పట్నం- ఎస్ఎంవీటీ బెంగుళూరుల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు 1 జూన్ నుంచి 27 జూలై వరకూ ప్రతీ ఆదివారాలలో 9 ట్రిప్‌లు నడువనున్నట్లు తెలిపారు. ఈ రైలు సామర్లకోట రైల్వే స్టేషన్‌కు రాత్రి 7.01కి, రాజమహేంద్రవరానికి 7.53కు చేరుతుంది.

08582 నంబరు గల ఎస్ఎంవీటీ బెంగుళూరు-విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు 2 జూన్ నుంచి 28 జూలై వరకూ ప్రతీ సోమవారాల్లో 9 ట్రిప్‌లు నడువనున్నట్లు తెలిపారు. ఈ రైలు రాజమహేంద్రవరానికి ఉదయం 9.06కు చేరుతుంది. సామర్లకోటకు 10.01కు చేరుతుంది. 08547 నంబరు గల విశాఖపట్నం- తిరుపతిల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు 4 జూన్ నుంచి 30జూలై వరకూ ప్రతీ బుధవారం 9 ట్రిప్‌లు నడువనుంది. సామర్లకోటకు రాత్రి 9.08కు, రాజమహేంద్రవరానికి 9.53కు చేరుతుంది.

08548 నంబరు గల తిరుపతి- విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు 5 జూన్ నుంచి 31 జూలై వరకూ ప్రతీ గురువారం 9 ట్రిప్‌లు నడువనుంది. ఈ రైలు రాజమహేంద్రవరానికి ఉదయం 6.43కు, సామర్లకోటకు 7.28కు చేరుతుంది. 08579 నంబరు గల విశాఖపట్నం- చర్లపల్లిల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు 6 జూన్ నుంచి 25 జూలై వరకూ ప్రతీ శుక్రవారం 8 ట్రిప్‌లు నడువనుంది. 08580 నంబరు గల చర్లపల్లి- విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు 7 జూన్ నుంచి 26 జూలై వరకూ ప్రతీ శనివారం 8 ట్రిప్‌లు నడువనుంది. రాజమహేంద్రవరానికి తెల్లవారుజామున 5.50కు, సామర్లకోటకు 7.07కు, అన్నవరానికి 7.38కు చేరుతుంది.

వైభవంగా నేరేళ్లమ్మ తల్లి జాతర

కొత్తపల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): కొమరగిరి గ్రామ దేవత నేరేళ్లమ్మ తల్లి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. తొలుత అమ్మవారి సిరిమానును గ్రామంలో ఊరేగించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేశారు. జాతర సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



మోహన్‌నగర్ వాసులను అభినందిస్తున్న దృశ్యం

మద్యానికి స్వయం నిషేధం

పిఠాపురం, మే 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్ఫూర్తితో మద్యానికి స్వయం నిషేధం ప్రకటించుకోవడం అభినందనీయమని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, సహృదయ మిత్రమండలి ప్రతినిధులు పేర్కొన్నారు. మద్యానికి దూరంగా ఉంటున్న పట్టణంలోని మోహన్‌నగర్ వాసులను మంగళవారం వారు సత్కరించారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, మిత్ర మండలి అధ్యక్షుడు తోట శ్రీనివాస్, కరణం శ్రీనివాస్, వనపర్తి సూర్యనారాయణ, వరద వీరభద్రరావు, గండేపల్లి సత్యనారాయణ, ఎం.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారుల జీవన ప్రమాణం పెంపునకు కృషి'



లబ్ధిదారుడు సుధాకర్‌కు బోటు తాళం అందజేస్తున్న ఎంపీ ఉదయ్, ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం జంక్షన్, మే 27 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం వాకలపూడి ఫిషింగ్ హార్బర్‌లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకం కింద రూ.1.20 లక్షలు విలువ చేసే డీప్‌సీ షిప్పింగ్ వెసల్ (బోటు)ని కరపకు చెందిన ఎస్సీ లబ్ధిదారుడు సిరంగిల సుధాకర్‌కు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీలతో కలిసి ఎంపీ అందించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐఎఫ్‌టీ ప్రిన్సిపాల్ చంద్రశేఖరరెడ్డి, ఏడీ కృష్ణారావు, ఎఫ్‌డీవోలు నూకరాజు, ఉమామహేశ్వరరావు, ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, గ్రామ కార్యదర్శి పిడుగు పాండురంగారావు, మత్స్యకార నాయకుడు గంటా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న వైద్య విద్యార్థి

వైద్య విద్యార్థుల రక్తదానం

జీజీహెచ్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): వైద్యులు, వైద్య విద్యార్థులు సేవలు, చికిత్సలు అందించడమే కాకుండా పేద ప్రజలకు ఆపత్కాలంలో అవసరమయ్యే రక్తదానం చేయడం అభినందనీయమని కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో దాతలు ముందుకు రాక బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వల కొరత ఏర్పడిన దృష్ట్యా మంగళవారం జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్‌లో వైద్య విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీఆర్ విఠల్, ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శశి, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డీసీఎస్ ఆర్ఎంవో డాక్టర్ వి.వరప్రసాద్, ఏఆర్ఎంవో డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిని విస్మరించారు

ఓఎన్జీసీ, గెయిల్ సంస్థల నిర్వాకంపై యండమూరు రైతుల ఆందోళన



ఓఎన్జీసీ, గెయిల్ రిగ్ పాయింట్ వద్ద ఆందోళన చేస్తున్న సర్పంచ్, రైతులు

కరప, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యండమూరులో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓఎన్జీసీ, గెయిల్ సంస్థలు గ్రామాభివృద్ధిని విస్మరించాయని పలువురు రైతులు ఆందోళనకు దిగారు. ఆయా సంస్థల రిగ్ పాయింట్లకు వెళ్లేదారికి అడ్డంగా మంగళవారం ఉదయం టెంట్, కుర్చీలు వేసి సర్పంచ్ మారెళ్ల శివ ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. దాదాపు 1,100 ఎకరాల ఆయకట్టుకు వెళ్లే రహదారి ఆయా సంస్థల భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసమైందని, దీంతో రైతులు తమ పొలాల్లోకి వెళ్లడానికి నరకయాతన అనుభవిస్తున్నారని సర్పంచ్ మండిపడ్డారు. ఇక్కడి నుంచి చమురు నిక్షేపాలను తరలించుకుపోతున్న సంస్థలు గ్రామ సమస్యలను పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. సంస్థకు చెందిన వాహనాలు వేళంగి వద్ద లింగోలు వంతెన కల్వర్టును ఢీకొట్టి ధ్వంసం చేశాయని ఆరోపించారు. ఉద్రిక్త పరిస్థితి తలెత్తడంతో ఎస్పీఎఫ్ పోలీసులు అక్కడకు చేరుకుని రైతులతో చర్చించారు. రహదారి అభివృద్ధి విషయమై ఆయా సంస్థల యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించుకుందామని పోలీసులు కోరడంతో రైతులు ఆందోళన విరమించి సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు చేశారు. దీనిపై ఓఎన్జీసీ ఐఎం శ్రీనివాస్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా... గ్రామస్తుల కోరిక మేరకు ఆ ఊరి శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. రహదారి కోసం వారి వద్ద నుంచి ఎటువంటి ప్రతిపాదన రాలేదని, యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

తుల్యభాగ డ్రెయిన్ విషతుల్యం

పరిరక్షించాలని రైతుల విజ్ఞప్తి
ఎమ్మెల్యే నానాజీ ఆదేశాలతో పరిశీలించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారి



నీటి నమూనాలు సేకరిస్తున్న కాలుష్య నియంత్రణ మండలి ఏఈ మూర్తి

కరప, మే 27 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం, కడియం ప్రాంతాల్లోని ఫ్యాక్టరీలు విడుదల చేస్తున్న రసాయనాలతో విషతుల్యమైన తుల్యభాగ డ్రెయిన్‌ను పరిరక్షించాలని కరప మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు కోరుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే పంతం నానాజీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కాలుష్య నియంత్రణ మండలి ఏఈ ఎ.మూర్తి మంగళవారం మండలంలోని గొర్రిపూడిలో పర్యటించి తుల్యభాగ డ్రెయిన్‌ను పరిశీలించారు. ఆయా ఫ్యాక్టరీలు విడుదల చేస్తున్న కెమికల్స్, వ్యర్థాల మూలంగా తుల్యభాగ నదిలో నీరు నల్లగా మారిపోయి జలచరాలు చనిపోతున్నాయని స్థానిక రైతులు ఏఈకి వివరించారు. వేసవిలో తుల్యభాగలో పశువులను కడుక్కునేవారమని, వాటి దాహార్తి తీర్చడానికి ఈ జలాలు ఎంతగానో ఉపయోగపడేవని చెప్పారు. నేడు ఆ పరిస్థితి లేదని, విషతుల్యంగా మారిన తుల్యభాగ డ్రెయిన్‌ను కాపాడాలని అధికారికి విజ్ఞప్తి చేశారు. నీటి శాంపిల్స్‌ను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఏఈ మూర్తి వారికి హామీనిచ్చారు. పర్యటనలో కరప డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వీజీ సత్యనారాయణ (బాబులు), గొర్రిపూడి నీటి సంఘం అధ్యక్షుడు జోకా అప్పలరాజు (తాతాజీ), నాయకులు అనుకుల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం, గండి సూర్యచంద్రశేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'పద్మశాలీల ఐక్యతకు భంగం కలిగించడం సరికాదు'



ఐక్యత చాటుతున్న పద్మశాలీ సంఘం నేతలు

కాకినాడ సిటీ, మే 27 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీల ఐక్యతకు భంగం కలిగించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని, సంఘ శ్రేయస్సును దెబ్బతీయాలని ప్రయత్నించడం సరికాదని కాకినాడ పట్టణ పద్మశాలీ సంక్షేమ సంఘం నేతలు మండిపడ్డారు. స్థానిక వెంకటనగర్‌లోని సంఘ కమ్యూనిటీ హాలు స్థలంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత అధ్యక్షుడు వింజమూరి వెంకట సుబ్బారావు నేతృత్వంలో సంఘం సమష్టిగా ముందుకు వెళ్తోందన్నారు. దాదాపు కోటి రూపాయల స్వచ్ఛంద విరాళాలతో వెయ్యి గజాల స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించేలా మాజీ అధ్యక్షుడు పంపన రామకృష్ణ ప్రస్తుత కార్యవర్గంపై దూషణలు, బెదిరింపులకు పాల్పడడం సమంజసమన్నారు. కాకినాడ నగర పద్మశాలీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు అర్ధి సూర్యారావు, ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, న్యాయ విభాగం అధ్యక్షుడు జగ్గారపు మల్లికార్జున, నేతలు వల్లభదాసు శివాజీ గణేష్ ప్రసాద్, పప్పు దుర్గారమేష్, కదారి భవాని, చిల్లపల్లి గణపతి, పచ్చారి నాగేశ్వరరావు, పొనగంటి సత్యనారాయణ, పప్పు వీరకుమార్, మంచిశెట్టి నటరాజ్, ప్రసాద్ పాల్గొన్నారు.





సామర్లకోట మండలం హుస్సేన్‌పురంలో మదుగులమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, వేట్లపాలెంలో మహాలక్ష్మి అమ్మవారు, పెద్దాపురం మండలం కట్టమూరులో ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ అమ్మవారు

వైభవంగా అమ్మవార్ల జాతర

సామర్లకోట, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేట్లపాలెం గ్రామ దేవత మహాలక్ష్మ అమ్మవారి జాతర మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అమ్మవారికి పలువురు భక్తులు విశేష కుంకుమార్చన జరిపి నైవేద్యాలు సమర్పించారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తిని మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య గ్రామంలో ఊరేగించారు. ఉప సర్పంచ్ గోలి శ్రీరామ్‌చౌదరి, ఆలయ కమిటీ ప్రతినిధులు కందుల రవి, సంగమేశ్వరరావు, బేతిన రాజు, గుణ్ణం బ్రదర్స్, నవీన్ పాల్గొన్నారు. హుస్సేన్‌పురం గ్రామ దేవత మదుగులమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు చల్లా బుజ్జి, కోట అప్పారావు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. పూజల్లో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్, గ్రామ కమిటీ ప్రతినిధులు పుప్పాల రామానాయుడు, మారిన రాజు, మారిన నాగరాజు, సూర్యారావు, రవిసూర్య, పుప్పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): మండలంలోని కట్టమూరులో కొలువైయున్న పోలేరమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక, కుంకుమ పూజలు జరిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

'ఎస్సీ వర్గీకరణను తక్షణం రద్దు చేయాలి'

కలెక్టరేట్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను తక్షణం రద్దు చేయాలని మాలమహానాడు (రాక్స్) జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్త రాజకీయ కుట్ర అని విమర్శించారు. ఎస్సీలు ఐక్యంగా ఉండి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడంతో మాలలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు రత్నాకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం ఇచ్చారు. మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండీయూ ఆపరేటర్ల ధర్నా

కలెక్టరేట్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): ఎండీయూ ఆపరేటర్లను తొలగించవద్దంటూ ఎండీయూ ఆపరేటర్ల యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సీఐటీయూ నగర సహ కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ ఎండీయూ వాహనాల డ్రైవర్లను విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సిద్దాంతపు రవికుమార్, కోదండరాము, దైవపాల్, శివగంగ, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ (కాకినాడ), (ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ రేషన్ పంపిణీ కొనసాగించాలని వైసీపీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండీయూ ఆపరేటర్ల సమాఖ్య జేఎన్టీయూ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ప్రదర్శనకు వైసీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రాగిరెడ్డి బన్నీ, నగర అధ్యక్షుడు రోకళ్ల సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చక్రి, నగర అధ్యక్షుడు చిక్కల సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కందుకూరి'కి నివాళి

పెద్దాపురం, మే 27 (ఆంధ్రజ్యోతి): మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నత మానవతావాది కందుకూరి వీరేశలింగం అని సాహితీ స్రవంతి నాయకుడు, తెలుగు అధ్యాపకుడు అజయ్ కుమార్ అన్నారు. వీరేశలింగం వర్ధంతి సందర్భంగా వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కందుకూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. బుద్ధ శ్రీనివాస్, రొంగల అరుణ్, ప్రజానాట్య మండలి నాయకుడు వీర్రాజు కృష్ణ, కోలాట గురువులు అంజలి అనూష, జశ్విత, అమృత, నమ్రత బంగారం తదితరులు పాల్గొన్నారు.

గృహాల నిర్మాణంపై సమీక్ష

కొత్తపల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): గృహాల నిర్మాణాన్ని నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులతో పక్కా గృహాల సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయించాలని హౌసింగ్ జిల్లా ప్రధాన అధికారి ఎన్వీవీ సత్యనారాయణ కోరారు. మంగళవారం ఆయన మండల కార్యాలయంలో హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. పలు దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. హౌసింగ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి

కాకినాడ సిటీ, మే 27 (ఆంధ్రజ్యోతి): భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏఐసీసీ సభ్యుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు చెక్కా నూకరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పోలిశెట్టి శ్రీనివాసరావు, బీసీ సెల్ రూరల్ కన్వీనర్ పెద్దింశెట్టి వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బినీడి కృష్ణ, బొడ్డు నాగరాజు, వనుము వెంకటరమణ, నంబూరి కృష్ణ, ఎద్దు శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గొల్లప్రోలు రూరల్, మే 27 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉపాధి పొందడంతో పాటు పంట పొలాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. చేబ్రోలు ఎర్రబంద చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె మంగళవారం పరిశీలించి మస్టర్లు తనిఖీ చేశారు. ఏపీవో గంగాభవానీ పాల్గొన్నారు.

అత్యవసర వైద్య సేవల దినోత్సవం

సామర్లకోట, మే 27 (ఆంధ్రజ్యోతి): అత్యవసర వైద్య సేవల దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి అత్యవసర వైద్య విభాగం నిపుణుడు డాక్టర్ వి.జయప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలూ అందుబాటులో ఉండే వైద్య బృందంతో రోగులకు సేవలు అందిస్తున్నామన్నారు. సెంటర్ హెడ్ శుభాకరరావు మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామన్నారు.

రేపు జిల్లా స్థాయి జూనియర్ బాక్సింగ్ పోటీలు

పిఠాపురం, మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి జూనియర్స్ బాయ్స్, గరల్స్ బాక్సింగ్ పోటీలు గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయని కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లక్ష్మణరావు తెలిపారు. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా బాక్సర్లను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు 2009, 2010 సంవత్సరాల్లో పుట్టిన వారై ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు 9989001162 నెంబరును సంప్రదించాలని సూచించారు.

30న జాబ్‌మేళా

కార్పొరేషన్ (కాకినాడ), మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహిస్తామని జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, ఇన్నోసోర్స్ సర్వీసెస్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, సోలార్ సిస్టమ్ ఇండియా, ఎల్ఐసీ ఇండియా, పేటీఎం, ముత్తూట్ మైక్రో ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నాయి. ఆసక్తి గల పురుషులు, మహిళలు సర్టిఫికెట్లు, బయోడేటా జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 86398 46568 నెంబరును సంప్రదించాలన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

గొల్లప్రోలు రూరల్, మే 27 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం దుర్గాడలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రతలపై అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ యాత్ర (ర్యాలీ) నిర్వహించారు. కిశోరి వికాసం వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. యోగాపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.విజయకుమారి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



సంగీత సంకీర్తనల శిక్షణ

పిఠాపురం, మే 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం సంప్రదాయ సంగీత సంకీర్తనల ఉచిత శిక్షణ నిర్వహించారు. సంస్కార భారతి కాకినాడ శాఖ, సంగమేశ్వర సంగీత సమాఖ్య, ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి పిఠాపురం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. సంకీర్తనలు ఎలా ఆలపించాలి, సంగీత సంకీర్తనల గురించి సంగీత విద్వాన్ ఆకొండి రాజారావు వివరించారు. అనంతరం ఆయన్ను సంగీతప్రియులు సత్కరించారు. సంగమేశ్వర సంగీత సమాఖ్య కార్యదర్శి గట్టి శ్రీకృష్ణదేవరాయులు, ఆకొండి వెంకట్రావు, వింజమూరి గాయత్రి శిష్యులు పాల్గొన్నారు.

25 మంది గర్భిణులకు పరీక్షలు

కోటనందూరు, మే 27 (ఆంధ్రజ్యోతి): కోటనందూరు ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం 25 మంది గర్భిణులకు వైద్యురాలు ఈ. వెంకటరత్నం పరీక్షలు, స్కానింగ్ చేశారు. ఈనెల 14న ఆసుపత్రిని కలెక్టర్ షాన్ మోహన్ పరిశీలించారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సరిత ఆసుపత్రికి అల్ట్రాసౌండ్, స్కానింగ్ చేయడానికి గైనకాలజిస్టు కావాలని కోరగా కలెక్టర్ స్పందించి గైనకాలజిస్టును పంపించగా 25మందికి పరీక్షలు చేశారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

యోగాతో ఆరోగ్యకర జీవితం



ర్యాలీని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో సింహాచలం

రంపచోడవరం, మే 27(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ యోగాతో ఆరోగ్యంగా జీవించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. 11వ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. దేశంలో కరోనా కేసులు నమోదవుతున్న దృష్ట్యా మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలన్నారు. కరోనాపై గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆనంతరం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీవో(జీ) డీఎన్వీ రమణ, తహశీల్దారు పి.రామకృష్ణ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్‌దొర, డిప్యూటీ తహశీల్దారు షేక్ జిలానీ, ఏడీఏ సీహెచ్‌కేవీ చౌదరి, బి.కిషోర్, మండల వ్యవసాయాధికారి కె.లక్ష్మణ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగా చేయాలి



దేవీపట్నం సచివాలయంలో యోగా వేస్తున్న పంచాయతీ సిబ్బంది

దేవీపట్నం, మే 27(ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీవో రత్నకుమారి పేర్కొన్నారు. మంగళవారం అన్ని సచివాలయాల సిబ్బందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతీ గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. యోగా కార్యక్రమాలు జూన్ 2 వరకు జరుగుతాయన్నారు. ప్రపంచంలో యోగాకు మంచి గుర్తింపు ఉందన్నారు. దేవీపట్నం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి గణపతి సిబ్బందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రెండో రోజు యోగాంధ్ర

వై.రామవరం, మే 27(ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం పలు సచివాలయాల పరిధిలో రెండో రోజు మంగళవారం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. అలాగే సచివాలయ సిబ్బందికి టీఓటీ శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు. కార్యక్రమాల్లో ఆయుష్ డాక్టర్ శ్రీహరి, ఈవోపీఆర్డీ శివకుమార్, సచివాలయ సిబ్బంది, ఎంటీటీలు పాల్గొన్నారు



ఎంపీడీవో కార్యాలయంపై యోగా వేస్తున్న ఎంపీడీవో తదితరులు

బహిరంగ సదస్సును విజయవంతం చేయాలి

రంపచోడవరం, మే 27(ఆంధ్రజ్యోతి): రాజధాని పేరుతో రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కోవద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం రాజమహేంద్రవరంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సదస్సును విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లాల లచ్చిరెడ్డి, కుంజా దూలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మార్క్స్-ఏంగెల్స్ భవనంలో ఏఐకేఎంఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కె.బాలురెడ్డి, ఐ.వి.రమణ, వి.రామారావు, పి.ధర్మారెడ్డి, ఎస్.చిలకమ్మ, కె.రాములమ్మ పాల్గొన్నారు.



ఏరువాడ గ్రామస్తులకు స్వేచ్ఛ ఫౌండేషన్ బృందం అందజేసిన వస్తువులు

ఏరువాడ గ్రామంలో ఆర్‌ఎస్ స్వేచ్ఛ ఫౌండేషన్ సేవలు

మోతుగూడెం, మే 27(ఆంధ్రజ్యోతి): స్వేచ్ఛ ఫౌండేషన్ గిరిజనులకు దుస్తులు, గొడుగులు అందించింది. చింతూరు మండలం చదలవాడ పంచాయతీ నుంచి స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ స్వాతి బృందం మంగళవారం కొంత దూరం వాహనంలో వెళ్లి తర్వాత మూడు కిలోమీటర్లు కాలిబాటన ఏరువాడ గ్రామం చేరుకుంది. దుస్తులు, సోలార్ లైట్లు, పిల్లలకు రెయిన్‌కోట్లు, గొడుగులు తదితర సామగ్రిని ట్రాక్టర్‌పై తీసుకెళ్లారు. గ్రామంలో ఉన్న 23 కుటుంబాలకు చెందిన 120 మంది పిల్లలు, పెద్దలకు స్వాతి బృందం సామగ్రిని అందించింది. ఈ సందర్భంగా స్వాతి గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. రోడ్డు, విద్యుత్ సదుపాయం, మంచినీరు, ఉచితం వైద్యం కావాలని గ్రామస్తులు కోరారు. సభ్యులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు





ప్రత్తిపాడు, గండేపల్లిలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు

యోగాతో మానసిక ప్రశాంతత

● యోగాంధ్ర ప్రదర్శన, మానవహారం

ప్రత్తిపాడు, మే 27 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండల ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంవద్ద ఈ ప్రదర్శనను ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు ప్రారంభించారు. సబ్‌జైల్, పోలీస్‌స్టేషన్, పంచాయతీ, మార్కెట్ సెంటర్ల మీదుగా అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం మానవహారం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని, ప్రతి మనిషి జీవించడానికియోగా అత్యవసరమని తెలిపారు. అనంతరం స్థానిక వెలుగు కార్యాలయంలో 176 మంది యోగా ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు యో గాపై శిక్షణ కల్పించడం, జూన్ 21న జరిగే యోగాడే పాల్గొనేందుకు ఎక్కువమంది రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చర్యలు చేపట్టే విధంగా కృషిచేయాలని ట్రైనర్లకు అధికారులు సూచించారు. ప్రతీ గ్రామంలో యోగాసనాలు వేసే విధంగా అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు. మండలంలో మల్లేపల్లి, ఎస్టీరాజాపురం, యల్లమిల్లి తదితర గ్రా మ పంచాయతీల్లో యోగాపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఏపీవో రాజు, కార్యదర్శులు ఫణీంద్ర కుమార్, వెంకటరామనాథ్, సత్యనారాయణ, శిరీష తదితరులు ఉన్నారు.

కుమార్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో కాశీవిశ్వనాథ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు జువ్వల పద్మరాజు, బి.వీరబాబు, వి.కామరాజు, ఎం.లక్ష్మీనారాయణ, వెంకటరమణ, గంగాభవాని, స్వాతి పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం

గండేపల్లి: యోగాద్వారా మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని గండేపల్లి ఎంపీడీవో రాజమనోహర్ అన్నారు. యోగాంధ్రలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో, ఏవో చంద్రరావు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు.

యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

కిర్లంపూడి: యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించినట్టు ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు. కిర్లంపూడి సత్యదేవ కల్యాణ మండపంలో మంగళవారం యోగాసనాలు వేశారు. వివిధ గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. యోగా ఆవశ్యకత, ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా వారికి శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రధాన రహదారిపై ఏనుగువీధి సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి యోగా ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఎంఈవో జోసెఫ్, ఆయుష్ అధికారి జె. మాధురి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, మాస్టర్ ట్రైనర్ బావిశెట్టి లక్ష్మీనారాయణ, పి.అమృత, పద్మరాజు, ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న యోగా గీతం



తొండంగి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తొండంగి ఎంపీడీవో రాజేశ్వర్రావు రచించి స్వరపరిచిన యోగాంధ్ర గీతం శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. నీ దేహం, ఆరోగ్యం దేశానికే సౌభాగ్యం అంటూ మంద్రంగా సాగే గీతంలో యోగ అంటే యోగ్యత, ఇది భారతీయ భాగ్యత అంటూ వివరించారు. భారతీయ వారసత్వ ఘన సంపదను కాపాడుకోవాలన్న సందేశాన్ని వ్యక్తపరిచారు. జూన్ 21న యోగాకు విశ్వవేదిక కానున్న విశాఖపట్నం ప్రాముఖ్యతను జోడించారు. సరళమైన పదాలతో సందేశాత్మకంగా రాజేశ్వరావు రచించి స్వరపరిచిన గీతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ గీతాన్నివిన్న జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అభినందించినట్టు ఎంపీడీవో తెలిపారు.

నేడు తొండంగిలో యోగాంధ్ర

యోగాంధ్ర కార్యక్రమాన్ని బుధవారం తొండంగి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రాజేశ్వరావు తెలిపారు. ఉదయం 8గంటలకు మండలంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

తునిరూరల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమని తుని ఎంపీడీవో సాయి అన్నారు. తుని రాజా గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్యవంతులు చేస్తూ యోగాపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగా గురువులతో శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువులు ఎం.సూర్యప్రకాష్, సీహెచ్ కామేశ్వరరావు, వెంకటరమణ, గిరి పాల్గొన్నారు.



కత్తిపూడి: ఏనుగువీధి సెంటర్‌లో మానవహారంగా ఏర్పడిన దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తుని ఎంపీడీవో సాయి నవీన్

కడప మహానాడులో నాయకుల సందడి





కడపలో మహానాడులో జగ్గంపేట టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, గండేపల్లి టీడీపీ నాయకులతో కోర్పు సాయితేజ్

జగ్గంపేట, మే 27 (ఆంధ్రజ్యోతి): కడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనడానికి జగ్గంపేట నియోజకవర్గం నుంచి 200 ప్రతినిధులతోపాటు జగ్గంపేట మహాశక్తి కమిటీ మహిళలు వెళ్లారు. కడప చేరుకున్న వారందరికీ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో వసతి, భోజన వసతి ఏ ర్పాటు చేశారు. అక్కడ మహిళా కమిటీ సభ్యులు పోలినాటి ధర్మనందకుమారి, గొల్లాడ సత్యవేణి, గుమ్మల్ల అనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, చెక్కామరియా, అమ్మాజీ, తిప్పన సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే నెహ్రూ

మంగళవారం మహానాడులో భోజన ఏర్పాట్లపై మంత్రి నారాలోకేశ్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మహానాడులో గండేపల్లి నాయకులు

గండేపల్లి: కడపలో మహానాడు కార్యక్రమంలో గండేపల్లి మండలం నుంచి తరలివెళ్లిన టీడీపీ నాయకులు సందడి చేశారు. మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మండలాధ్యక్షుడు పోతుల మోహన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ్, యువ నాయకుడు జాస్తి వసంత్ వెళ్లారు. పాలకుర్తి ఆదినారాయణ, బొ ల్లంరెడ్డి, రామకృష్ణ, బొండా శ్రీనుబాబు, సతీష్ టీడీపీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

మహానాడులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే

ప్రత్తిపాడు: కడపలో మంగళవారం నుంచి ప్రారంభమైన టీడీపీ మహానాడులో ప్రత్తిపాడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. పార్టీ జాతీయ, అధ్యక్ష కార్యదర్శులు నారా చంద్రబాబు, లోకేశ్, పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ శ్రేణుల కోసం ఒంటిమిట్ట వసతి గృహంవద్ద భోజన ఏర్పాట్లను ఎమ్మెల్యే సత్యప్రభ పరిశీలించారు. ఎటువంటి అసౌకర్యం లేకుండా వసతి, భోజన ఏర్పాట్లును చక్కగాఏర్పాటు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, యాళ్ళ జగదీష్, జ్యోతుల పెదబాబు, బద్ది రామారావు, గొల్లపల్లి బుజ్జి, ఇతంశెట్టి భాస్కరబాబు, ఉల్లి వీరభద్రరావు అమరాది వెంకట్రావు, ఇళ్ళ అప్పారావు, రామిశెట్టి మునసీబు, రేమాల అప్పలరాజు,మిరియాల శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

భోజన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ →



తెనాలి ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

రంపచోడవరం, మే 27(ఆంధ్రజ్యోతి):గుంటూరు జిల్లా తెనాలిలో ఇటీవల ముగ్గురు యువ కులను పోలీసులు కొట్టిన ఘటపై జాతీయ మావన హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బాలు అక్కసా తెలిపారు. యువకులను కొట్టిన పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. మానవ హక్కులు ఉల్లంఘన కాకుండా ఉండాలంటే చట్టాలఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

జూన్ 2న వేలం పాట

దేవీపట్నం, మే 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొందూరు గ్రామంలోనున్న గండిపోశమ్మ అమ్మవారి దేవస్థానంలో లడ్డూ ప్రసాదం, పులిహోర తయారు చేసేందుకు లేబర్ సరఫరా చేసేందుకు సంప్రదించాలని ఆలయ సిబ్బంది తెలిపారు. అలాగే అమ్మవారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు, చీరలు, రవికలు తీసుకునేందుకు, పూజా సామగ్రి వంటివి అమ్ముకునేందుకు ఏడాది కాలానికి లైసెన్సు హక్కు పొందేందుకు జూన్ 2న ఉదయం 10 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం దేవాలయం వద్ద నిర్వహిస్తున్నట్టు దేవదాయ ధర్మదాయ అధికారులు తెలిపారు.

20 లీటర్ల సారా స్వాధీనం

రాజవొమ్మంగి, మే 27(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్, రంపచోడవరం ఏఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రజిత్ సిబ్బందితో కలిసి జడ్డంగి గ్రామంలో దాడులు నిర్వహించారు. సారా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. 20 లీటర్ల సారా, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. అనంతరం మండలంలోని కొత్త పూదేడు గ్రామంలో సారావల్ల కలిగే దుష్ప్రరిణామాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో మహిళల చైతన్యంతో కొత్త పూదేడు గ్రామం సారా రహితంగా తయారైందని, వీరిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఎటపాక, మే 27(ఆంధ్రజ్యోతి): ఎటపాక మండలం గుండువారిగూడెం గ్రామానికి చెందిన బోడ నితిన్ మంగళవారం ద్విచక్ర వాహనంపై సారాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు తరలిస్తుండగా చెక్‌పోస్ట్ వద్ద అరెస్టు చేసినట్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సీహెచ్ శ్రీనివాసులు తెలిపారు. సారాను సీజ్ చేశామన్నారు.

'ఆదిత్య'లో అవగాహన సదస్సు

గండేపల్లి, మే 27(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీలో ఈనెల 19 నుంచి 27వరకు ఏపీఈఏపీసెట్ 2025 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదిత్య టెక్నికల్ హబ్ ద్వారా విద్యార్థులకు వివిధ కంపెనీల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న 30కు పైగా వివిధ సర్టిఫికెట్స్ కోర్సులపై అందిస్తున్న శిక్షణపై వక్తలు వివరించారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

జగ్గంపేట, మే 27(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పాత పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రతి మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్‌లో ఈ వారం కూడా ఉదయం 11గంటల నుంచి పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, కురుమళ్ళ నాగేశ్వరరావు, ఉలిసి ఐరాజు, అరిగే రాజేష్, గంధం శ్రీను, కనకరాజు, డ్రిల్ మాస్టారు, కొలమూరి బుజ్జి, కొలమూరు భద్ర, వంశీ, పద్మంరాజు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పులి ప్రసాద్ తండ్రి చికిత్స పొందుతుండడంతో జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు.

'అంగన్‌వాడీ కార్యకర్తను విధుల్లోకి తీసుకోవాలి'



శంఖవరం, మే 27(ఆంధ్రజ్యోతి): రౌతులపూడి రామకృష్ణాపురం అంగన్‌వాడీ కార్యకర్త అక్రమ తొలగింపు తగదని, వెంటనే ఎం.పద్మను విధుల్లోకి తీసుకోవాలని అంగన్‌వాడీ యూనియన్ సభ్యులు డిమాండ్ చేసారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఎంటువంటి షోకాజ్ నోటీసు, టెర్మినేషన్ లెటరు ఇవ్వ కుండా తనను విధుల్లో నుంచి తొలగించారని పద్మ ఆవేదన వ్యక్తం చేసి ంది. సీడీపీవో కక్షపూర్వకంగా తనను తొలగిస్తున్నారని, న్యాయం జరగకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు బి.రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి గె డ్డం బుల్లెమ్మ, ఎం సత్యవేణి, సీత, అప్పలరాజు, నూకరాజు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగానే తొలగింపు

రామకృష్ణాపురం కార్యకర్తను నిబంధనలకు అనుగుణంగానే తొలగిండం జరిగిందని సీడీపీవో పద్మావతి తెలిపారు. 2013లో షరతులతోనే పద్మకు ఉద్యోగం లభించిందని, ఇప్పుడు రిజర్వేషను ప్రకారం బీసీడీ మహిళ ఉద్యోగం పొందిందని తెలిపారు. అయితే హైకోర్టు తీర్పుకు అనుగుణంగా జిల్లా కలెక్టరు ఆదేశాలతో నూతనంగా ఉద్యోగం పొందిన మహిళకు పోస్టింగ్ ఇచ్చినట్టు తెలిపారు.

కాండ్రేగులలో ఎలక్ట్రికల్ అధికారుల పర్యటన

జగ్గంపేట, మే 27(ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామం వినాయక గుడి వీధిలో ప్రమాదకరంగా ఉన్న 11కేవీ3 ఫేస్‌లైన్ తొలగించవలిసిందిగా కొన్ని రోజులు క్రితం జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్‌కు ప్రజలు వినతిపత్రం ఇవ్వడంతో ఆయన ఎలక్ట్రికల్ డీఈఈకి సమస్య వివరిండంతో మంగళవారం ఎలక్ట్రికల్ ఏఈ కాండ్రేగుల గ్రామంలో పర్యటించారు. తాత్కాలికంగా చేపట్టిన పనులు చేయకుండా స్తంబాలు వేసి ఎత్తు పెంచుతామన్న ఎలక్ట్రికల్ సిబ్బందిని కాలనీ వాసులు నిలుపుదల చేశారు. 11కేవీ లైన్ ఊరి బయట నుంచి వేయాలని విన్నవించారు.

'మావోయిస్టు నాయకుల మృతదేహాలను అప్పగించకపోవడం దుర్మార్గం'

జగ్గంపేట, మే27(ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతో సహా 27మంది మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజ నేయులు తీవ్రంగా ఖండించారు. ప్రజా ఉద్యమ నాయకుల మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తూ, సుప్రీంకోర్టు స్వతంత్ర న్యాయ కమిషన్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రంగ వల్లినగర్‌లో నిరసన నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పీడీఎస్‌యూ (వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దేవి, ఏపీఆర్‌సీఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, సురేష్, పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కిర్లంపూడి, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి హామీ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఏపీవో నాయుడు అన్నారు. మంగళవారం గెద్దనాపల్లి గ్రామంలో చెరువు పనులను పరిశీలించారు. 230మంది కూలీలతో పనులు కొనసాగుతున్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ రాజాల శ్రీనివాస్ మస్తర్లను తనిఖీ చేశారు. పనికి తగ్గ వేతనాలు కూలీలు పొందాలన్నారు. మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట, బీశెట్టి సూరిబాబు, మొయిళ అప్పారావు పాల్గొన్నారు.